
సాక్షి
కృష్ణాజిల్లా
7
ఆదివారం | 30 | మార్చి | 2025




## పోలీస్ ఇఫ్తార్ విందు

విజయవాడస్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి, ముస్లింలకు సీపీ రాజశేఖరబాబు ఎ.కన్వెన్షన్‌లో శనివారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.



## నేటి నుంచి వసంత నవరాత్రోత్సవాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై నెలకొన్న శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆదివారం నుంచి వసంత నవరాత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయి.




## న్యూస్‌రీల్

### కృష్ణా జిల్లా ఫ్యాప్టో నూతన కార్యవర్గం



మచిలీపట్నంఅర్బన్: కృష్ణా జిల్లా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య కార్యవర్గ సమావేశం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర అధ్యక్షుడు మద్ది బాబూ రాజేంద్రప్రసాద్ వ్యవహరించారు. జిల్లా చైర్మన్‌గా అంబటిపూడి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా కె.రాజేంద్రప్రసాద్, కో చైర్మన్లుగా ఎం.రాజేష్, డి.అశోక్ కుమార్, సీహెచ్ వేణుగోపాలరావు, డెప్యూటీ కార్యదర్శులుగా బి.కనకారావు, బి.లంకేశ్వరరావు, పి.ఇమ్మానుయేలు, కారదర్శిగా కె.విజయ్, కోశాధికారిగా ఏఆర్ అస్లాం ఎన్నికయ్యారు.

### నూతన విద్యావిధానంపై అవగాహన సదస్సు



భోగిరెడ్డిపల్లి(మచిలీపట్నంరూరల్): నూతన విద్యావిధానంపై విద్యార్థులకు శనివారం కృష్ణా యూనివర్సిటీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌ఈపీ సమన్వయకర్త డాక్టర్ సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగం సహాయకులు పీవీ బ్రహ్మచారి మాట్లాడుతూ అపార్ ఐడీ విధానం గురించి విద్యార్థులకు వివరించారు. దీని వల్ల విద్యార్థి దశ నుంచి ఉన్నత విద్యలు పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరి చదువు, సర్టిఫికెట్ ఈ ఐడీలో పొందుపరిచి ఉంటాయన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులకు కూడా ఎక్కడి వరకు చదివితే అక్కడ వరకు సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం విద్యావిధానంలో పలు మార్పులను తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం సహాయకులు డాక్టర్ ఎం.బాబురెడ్డి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. రిజిస్ట్రార్ ఎన్.ఉష తదితరులు పాల్గొన్నారు. అనంతరం పీవీ బ్రహ్మచారిని విద్యార్థులు సత్కరించారు.

### క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన రాష్ట్ర కబడ్డీ జట్టు



విజయవాడస్పోర్ట్స్: జాతీయ సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలుర జట్టు వరుస విజయాలను నమోదు చేస్తోంది. ఈ నెల 27న ఒడిశాలోని బుద్ధగయలో శనివారం రాత్రి జరిగిన ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో తన ప్రత్యర్థి జార్ఖండ్‌ను 43–13 తేడాతో చిత్తుగా ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లోకి అడుగు పెట్టింది. క్వార్టర్ ఫైనల్స్‌లో గోవాతో తలపడనుంది. జాతీయ పోటీల్లో సత్తా చాటుతున్న రాష్ట్ర జట్టుకు ఆంధ్రప్రదేశ్ కబడ్డీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకటరెడ్డి, వై.శ్రీకాంత్ అభినందనలు తెలిపారు.

### మే 15 నుంచి బందరులో బీచ్ కబడ్డీ జాతీయ పోటీలు

విజయవాడస్పోర్ట్స్: కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్‌లో మే 15 నుంచి 18వ తేదీ వరకు 12వ జాతీయ సీనియర్ స్త్రీ, పురుషుల బీచ్ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకటరెడ్డి, వై.శ్రీకాంత్ శనివారం ప్రకటించారు. బీచ్ ఫెస్టివల్‌లో భాగంగా మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పోటీలకు ఆతిథ్యమిచ్చినట్లు వెల్లడించారు. బీచ్ కబడ్డీ పోటీల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఇటీవలే అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏకేఎఫ్ఐ)కు లేఖ రాశామని, దీనికి ఏకేఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు విభోర్ వి. జైన్, జితేంద్ర పి.ఠాగూర్ అంగీకారం తెలుపుతూ ఈ నెల 27న ప్రత్యుత్తరం పంపినట్లు వివరించారు. ఈ పోటీల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల స్త్రీ, పురుషుల జట్లు పాల్గొంటాయన్నారు. ఏకేఎఫ్ఐ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు క్రీడాకారులకు మచిలీపట్నంలో మే 14 నుంచి 19వ తేదీ వరకు బస ఏర్పాటు చేస్తామని తెలిపారు.





## శుభాలు చేకూర్చే విశ్వావసు

ప్రకృతితో అనుసంధానమైన పండుగ ఉగాది. తెలుగు లోగిళ్లలో తరతరాలుగా సంప్రదాయంగా చేసుకునే షడ్రుచుల ఉగాది పచ్చడి ప్రతి మనిషి జీవితంలో కష్ట సుఖాలకు నిదర్శనం. తీపి, చేదుల కలయికే జీవితం అనే నగ్న సత్యాన్ని బోధించే సూత్రం. విశ్వానికి వెలుగును ప్రసాదించే సూర్య భగవానుడు అధిపతిగా ఉండే విశ్వావసు నామ సంవత్సరం ఈ ఏడాది ప్రజల జీవితాల్లో వెలుగులు ప్రసాదిస్తుందని, శుభాలను చేకూరుస్తుందని పండితుల ఉవాచ. అదే ఆశావహ దృక్పథంతో జిల్లా ప్రజలు ఈ ఉగాది పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవడానికి సమాయత్తమవుతున్నారు. పేరుకు తగ్గట్టుగానే ఈ ఉగాది జనుల లోగిళ్లలో సంతోషాల సిరులు కురిపిస్తుందని ఆశిద్దాం. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

### హెడ్ రెగ్యులేటర్‌కు ఎగువ బుడమేరు గండ్లను పూడ్చని ప్రభుత్వం

- గండ్లు పూడ్చేందుకు రూ.29 కోట్లతో ప్రతిపాదనలు పంపిన అధికారులు
- గండ్లు పడి ఆరునెలలు గడిచినా నిధుల కేటాయించని రాష్ట్ర ప్రభుత్వం
- వచ్చే వర్షాకాలంలో పొంచి ఉన్న పెను ప్రమాదం

జి.కొండూరు: గత ఏడాది బుడమేరు వరదొచ్చింది. ఊళ్లకు ఊళ్లు మునిగాయి. పలువురు ప్రాణాలు కోల్పోయారు. మూగ జీవాలు సైతం మృతి చెందాయి. వేలాది ఎకరాల్లో పైర్లు కుళ్లిపోయాయి. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. కూడు, గూడు, గుడ్డ,వరద నీటిలో కలిసిపోయాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ తరంలో మునుపెన్నడూ చూడని వరద ఉధృతిని ప్రజలు చవిచూశారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం తూతూ మంత్రంగా పరిహారం ఇచ్చి చేతులు దులుపుకొంది.

**42 కిలోమీటర్ల మేర గండ్లు**

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఎ.కొండూరు మండల పరిధిలో అటు నారికంపాడు, ఇటు కృష్ణారావుపాలెం గ్రామాల మధ్య ఉన్న దుర్గం కొండల్లో జమ్ములవోలు అనే ప్రాంతంలో పుట్టిన బుడమేరు అదే మండల పరిధి చీమలపాడు, రామచంద్రాపురం, మీదుగా తిరువూరు– విజయవాడ జాతీయ రహదారికి సమాంతరంగా ప్రవహిస్తుంది. బాడవ గ్రామ శివారులో మైలవరం మండల పరిధిలోకి ప్రవేశించి కొత్తగూడెం, పుల్లూరు వద్ద జమలాపురం రోడ్డును దాటుకొని బొర్రాగూడెం నుంచి చంద్రగూడెం వద్ద జాతీయ రహదారిని దాటుతుంది.అక్కడినుంచి మైలవరం మీదుగా జి.కొండూరు మండల పరిధిలోని చిన్న నందిగామ, కుంటముక్కల, వెల్లటూరు, హెచ్.ముత్యాలంపాడు గ్రామాల మీదుగా వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వరకు 42 కిలోమీటర్ల మేర బుడమేరు ప్రవహిస్తుంది. ఈ 42 కిలోమీటర్ల మేర 80కి పైగా గండ్లు పడగా వాటిని 65 పనులుగా అధికారులు నిర్ధారించారు. బుడమేరులో కలిసి ప్రవహించే కోతులవాగు, పులివాగు, కొండవాగు, భీమ్ వాగు, లోయవాగు, దొర్లింతల వాగు, కప్పలవాగు, తొమ్మండ్రం వాగులకు సైతం పలు చోట్ల గండ్లు పడ్డాయి.



బుడమేరు వరదల వలన పూర్తిగా జల దిగ్బంధనంలో ఉన్న మైలవరం(ఫైల్)

**ఆరు నెలలు గడిచినా నిధుల జాడ లేదు**

గత ఏడాది ఆగస్టు ఆఖరులో బుడమేరుకు వరదలొస్తే గండ్లు పూడ్చేందుకు అధికారులు అంచనాలు తయారు చేయడానికి మూడు నెలలు పట్టింది. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి మరో మూడు నెలలు గడిచినా ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. హెడ్ రెగ్యులేటర్ నుంచి ఎగువన ఉన్న 42 కిలోమీటర్ల మేర గండ్లను పూడ్చేందుకు 65 పనులుగా నిర్ధారించి రూ.29 కోట్లకు అంచనాలను పంపారు. ఇప్పటివరకు ఈ గండ్లను పూడ్చేందుకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో గండ్లకు తట్ట మట్టి కూడా వేయలేదు. వచ్చే వర్షా కాలం 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనా బుడమేరులో వరద వచ్చి గ్రామాల మీద పడే అవకాశం ఉంది.

**గండ్లు పూడ్చివేతకు నిధులివ్వని ప్రభుత్వం**



వెలగలేరు శివారులో బుడమేరుకు పడిన గండి(ఫైల్)

వరదలొచ్చిపోయి ఆరునెలలు గడిచినా గండ్లు పూడ్చేందుకు ప్రభుత్వం నిధులివ్వకపోవడంతో మరో పెను ప్రమాదం ఎదుర్కోవడానికి ప్రజలు సిద్ధం కావాల్సిన దుస్థితి కనిపిస్తోంది. జి.కొండూరు మండల పరిధి వెలగలేరులో బుడమేరు హెడ్ రెగ్యులేటర్ నుంచి ఎగువన అంటే బుడమేరు ప్రారంభం వరకు ఉన్న గండ్లకు తట్ట మట్టి వేయకుండా ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. మరో రెండు నెలల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**తీవ్రంగా నష్టపోయాం**



"వరదల వలన బుడమేరుకు గండ్లు పడి నేను సాగు చేసిన ఐదు ఎకరాల్లో వరి పైరు పూర్తిగా దెబ్బతింది. గండ్లు పడి ఆరునెలలు గడిచినా పూడ్చకపోవడం దారుణం. ప్రభుత్వం వెంటనే నిధులిచ్చి ఎగువ బుడమేరు గండ్లు పూడ్చాలి. లేదంటే వచ్చే వర్షాకాలంలో మరో వరద చూడాల్సి వస్తుంది.

–గుణదల వెంకటేశ్వరరావు, కౌలు రైతు, కవులూరు, జి.కొండూరు మండలం

**గండ్లు పూడ్చకపోతే మళ్లీ ముప్పు తప్పదు**



వెలగలేరు హెడ్‌రెగ్యులేటర్ నుంచి ఎగువ బుడమేరుకు పడిన గండ్లను త్వరితగతిన పూడ్చకపోతే మరోసారి ముప్పు తప్పదు. ఇటీవల వచ్చిన వరదలకు నేను సాగుచేసిన వరిపైరు ముంపునకు గురైంది. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి గండ్లను పూడ్చేందుకు నిధులను వెంటనే విడుదల చేయాలి.

–దుగ్గిరాల సూర్య నాగమల్లేశ్వరరావు, కౌలు రైతు, ఆత్కూరు, జి.కొండూరు మండలం"

మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్ మండలాలు పూర్తిగా జలమయమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన నిధులు విడుదల చేసి గండ్లను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

## మిర్చి రైతులకు న్యాయం చేయండి

**జిల్లా ఇన్‌చార్జ్ మంత్రికి రైతుల వినతి**

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): జగ్గయ్యపేట తిరుమలగిరి కోల్డ్ స్టోరేజ్‌లో ఈనెల 25న జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన మిర్చి రైతులకు నష్టపరిహారం అందించాలని ఆ ప్రాంత రైతులు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కోరారు. కొండపల్లి ఖిల్లా వద్ద శనివారం జరిగిన జిల్లా రివ్యూ మీటింగ్‌లో ఆయనకు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. బాధిత మిర్చి రైతులతో పాటు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు కనగాల రమేష్, మాజీ సొసైటీ అధ్యక్షుడు పెనుగొండ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వారసత్వ సంపదగా కూచిపూడిని తీర్చిదిద్దాలి

**కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

కూచిపూడి(మొవ్వ): రాబోవు తరాలకు ఒక వారసత్వ సంపదగా కూచిపూడి నిలిచిపోయేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలోని శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం సమావేశ మందిరంలో శనివారం జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కూచిపూడి ప్రముఖులతో కలెక్టర్ బాలాజీ కూచిపూడి అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. తొలుత సిద్ధేంద్ర యోగి విగ్రహానికి, నటరాజ స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కూచిపూడిని రాష్ట్ర సాంస్కృతిక వారసత్వ సంపద ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సూచించారని, వారి ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించామన్నారు. కూచిపూడి కళ అంతరించిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉందన్నారు. కూచిపూడి అభ్యున్నతికి ఏం చేస్తే బాగుంటుంది అభిప్రాయం తెలియజేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలుగు విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో విభజన ఇంకా జరగలేదని దానిపై ప్రత్యేక దృష్టి సారించి విభజన జరిగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కూచిపూడి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దశల వారీ ఎదుగుదలను వివరించే విధంగా ఒక చిత్ర ప్రదర్శనను, మ్యూజియంను ఏర్పాటు చేయవలసి ఉంటుందన్నారు. దూర ప్రాంతాల వారు షార్ట్ టైమ్ కళాపీఠంలోనే ఉండి కూచిపూడి నృత్యం నేర్చుకునేందుకు వీలుగా వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాలాజీ, జేసీ గీతాంజలి శర్మ, అధికారులు

**టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటుచేయాలి**

కూచిపూడి నాట్యాచార్యులు వేదాంతం వెంకట నాగ చలపతిరావు మాట్లాడుతూ టూరిజం ప్యాకేజీ కింద శ్రీకాకుళం, కూచిపూడి, మొవ్వ, ఘంటసాల ప్రాంతాలను కలుపుతూ ఒక సర్క్యూట్‌ను ఏర్పాటు చేయగలిగితే ఆర్థికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఒక థియేటర్, మ్యూజియంతో పాటు పూర్తిస్థాయిలో విశ్వవిద్యాలయం ఏర్పడవలసి ఉందన్నారు. కూచిపూడి లోని మహిళలకు కూచిపూడి నృత్యానికి సంబంధించిన దుస్తులు, జడలు, పాపిడి బిళ్లలు, కాలిగజ్జలు తదితర వస్తువులు తయారుచేసే నైపుణ్యం అందించి ఇక్కడి నుంచి విదేశాలకు వాటిని పంపితే తద్వారా ఆర్థికంగా కూచిపూడి ప్రాంతం బలోపేతం కాగలదని సూచించారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరిహరనాథ్‌తో ఫోన్లో మాట్లాడి కూచిపూడి ప్రాంత మహిళలకు దుస్తులు, జడలు, కాలిగజ్జలు తయారీలో శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. కూచిపూడి కళాపీఠంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సులను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కూచిపూడి గ్రామంలో రహదారులు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీఆర్‌ఓ కె.చంద్ర శేఖర రావు, పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకులు వైవీ ప్రసన్న, సహాయ సంచాలకులు లజ్వంత నాయుడు, జెడ్పీ డెప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, డీపీఓ అరుణ, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, కూచిపూడి గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకట రమణ విజయలక్ష్మి, కూచిపూడి కళాక్షేత్రం ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, సంగీత నాటక అకాడమీ, హంస పురస్కార గ్రహీత నాట్యాచార్యులు రాధే శ్యామ్, నాట్యాచార్యులు వేదాంతం వెంకట నాగ చలపతిరావు, తహసీల్దారు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.
















# కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా..

- చైర్‌పర్సన్ ఆదేశాలు పాటించకపోతే ఎలా...!
- పెడన మున్సిపల్ కమిషనర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ సభ్యులు
- మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావుపై చర్యలెందుకు తీసుకోలేదు
- సభ్యులు ఒత్తిడి చేస్తే వెళ్లిపోతామన్న కమిషనర్ గోపాలరావు
- బెదిరింపులకు దిగితే సహించబోమన్న సభ్యులు

పెడన: కౌన్సిల్ అత్యవసర సమావేశం వాడీవేడిగా జరిగింది. మున్సిపల్ స్థలం 18 సెంట్లను ఆక్రమించి విక్రయించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావుపై ఎందుకు చీటింగ్, సివిల్ కేసులు పెట్టడం లేదని కౌన్సిలర్లు కటకం ప్రసాద్, గరికిముక్కు చంద్రబాబు మున్సిపల్ కమిషనర్ గోపాలరావును ప్రశ్నించారు. శనివారం మున్సిపల్ సమావేశం హాల్లో పెడన కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అజెండాలోని అంశాలను చర్చించే ముందు గత సమావేశ సమయంలో చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు అజెండాలో పొందుపరచాల్సిన అంశాన్ని పొందుపరచకుండా, విషయాన్ని సభ్యుల దృష్టికి తీసుకురాకుండా కమిషనర్ నడుచుకుంటున్నారని సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ ధ్వజమెత్తారు.

**మరోచోటుకుపోతాం**

కమిషనర్ మాట్లాడుతూ సభ్యులు పదే పదే ఇదే అంశాన్ని ప్రస్తావిస్తే ఎలా అంటూనే ఈ విధంగా తమపై ఒత్తిడి చేస్తే మరోచోటుకు పోతామని, తనతో పాటు మిగిలిన ఉద్యోగులు కూడా వచ్చేస్తారన్నారు. దీంతో సభ్యులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి బెదిరింపులకు దిగితే ఎవరూ భయపడరన్నారు. కనీసం ప్రియంబుల్‌పైన అయినా సంతకం చేస్తే వచ్చే సమావేశానికి కమిషనర్ రాకపోయినా అజెండాలోకి ఈ అంశం వస్తుందని సభ్యులు కోరారు. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి విక్రయించిన మున్సిపల్ స్థలాల రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని సబ్ రిజిస్టర్ వారికి లిఖితపూర్వకంగా గతంలో తెలియజేశారని, వాటిని రద్దు చేసింది లేనిది తెలియజేయాలన్నారు.



కౌన్సిల్‌లో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ నాగకుమారి, సమాధానం ఇస్తున్న కమిషనర్ గోపాలరావు



కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్లు కటకం ప్రసాద్, చంద్రబాబు

**బెదిరింపు ధోరణి సరికాదు**

చైర్‌పర్సన్ నాగకుమారి మాట్లాడుతూ కమిషనర్ బెదిరింపు ధోరణితో మాట్లాడటం సరికాదన్నారు. వచ్చే సమావేశానికి అజెండాలో పొందుపరస్తానని మాట ఇచ్చారు కాబట్టి సభ్యులు కూడా అర్థం చేసుకోవాలని చైర్‌పర్సన్ సభ్యులకు సూచించడంతో శాంతించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు ఎండీ ఖాజా, బైలపాటి జ్యోతి, మున్సిపల్ మేనేజర్ రాజా, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు

9వ వార్డు కౌన్సిలర్ గరికిముక్కు చంద్రబాబు సమాచార హక్కు చట్టం ద్వారా.. తామరచెరువు సమీపంలోని మున్సిపల్ స్థలం ఆక్రమించి విక్రయించిన సమాచారం, ఎవరికి విక్రయించింది, ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారా లేదా? విజిలెన్సు రిపోర్టు తదితర విషయాలను మున్సిపల్ అధికారులను అడిగి తీసుకున్నారనే అంశాన్ని కటకం ప్రసాద్ సభ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేసి విక్రయించినవారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. మున్సిపల్ స్టాండింగ్ కమిటీని సంప్రదించి వారి సూచనల మేరకు నడుచుకోవాల్సిన అధికారులు ఆ దిశగా అడుగులు వేయకపోవడాన్ని తప్పుబట్టారు. తక్షణం టేబుల్ అంశంగా చేర్చి అజెండాలో పెట్టి సభ్యులకు తెలియజేయాలని కౌన్సిలర్లు కటకం ప్రసాద్, చంద్రబాబు డిమాండ్ చేశారు. వచ్చే మున్సిపల్ సమావేశం అజెండాలో అంశాన్ని పొందుపరుస్తానని కమిషనర్ గోపాలరావు సమాధానం ఇచ్చినా సభ్యులు అభ్యంతరం తెలిపారు.

## సమావేశ మందిర నిర్మాణానికి స్థల పరిశీలన

చిలకలపూడి(మచిలీపట్నం): కలెక్టరేట్‌లో సమావేశ మందిరం నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ డీకే బాలాజీ, ఎంపీ బాలశౌరి శనివారం పరిశీలించారు. డీఈవో కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాల వెనుక భాగంలో ఉన్న స్థలాలను చూశారు. అనువైన ప్రాంతాన్ని గుర్తించి సర్వేయర్‌తో భవన నిర్మాణానికి కావాల్సిన కొలతలను వేసి ఆర్కిటెక్చర్ సంస్థతో సమన్వయం చేసుకుని త్వరితగతిన భవన నిర్మాణానికి కావాల్సిన నిధులను తెలియజేయాలని ఎంపీ చెప్పారు. కార్యక్రమంలో డీఆర్వో చంద్రశేఖరరావు, కలెక్టరేట్ ఏవో సీహెచ్ వీరాంజనేయప్రసాద్, తహసీల్దార్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు కోసం అడ్డదారులు

**వైఎస్సార్ సీపీ ఎంపీపీల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గాంధీ**



పెనుగంచిప్రోలు: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని కుట్రలు, కుతంత్రాలతో అడ్డదారులు తొక్కేందుకు కూటమి నేతలు ప్రయత్నించారని వైఎస్సార్ సీపీ ఎంపీపీల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మార్కపూడి గాంధీ అన్నారు. శనివారం పెనుగంచిప్రోలులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 50 చోట్ల ఉప ఎన్నికలు జరిగితే 39 చోట్ల వైఎస్సార్ సీపీ అభ్యర్థులు గెలవడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అరాచకాలు, అక్రమాలు, ప్రలోభాలకు గురిచేసినా ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ సత్తా చాటిందన్నారు. 10 నెలల టీడీపీ పాలనపై ప్రజలు ఎంత కసిగా ఉన్నారో ఈ ఎన్నికలు నిరూపించాయన్నారు. 50 చోట్ల ఉప ఎన్నికలు నిర్వహించగా 7 చోట్ల కూటమి అరాచకాలతో వాయిదా పడ్డాయన్నారు. ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలో ఎంపీపీ ఉప ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలంటూ మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి మహిళ సభ్యురాలు సృజన చున్నీ పట్టుకుని లాగడం హేయమైన చర్య అన్నారు. ఉమ్మడి అనంతపురం, పశ్చిమగోదావరి, పల్నాడు జిల్లాల్లో వైఎస్సార్ సీపీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నా అరాచకాలు, అక్రమాలతో ఉప ఎన్నికలను అడ్డుకోవడం బాధాకరమన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం, రామగిరిలో వైఎస్సార్ సీపీకి 10, టీడీపీకి ఒక స్థానం ఉండగా అక్కడ ఎలాగైనా గెలవాలని ఎమ్మెల్యే అనుచరులు చేసిన దారుణ ఘటనకు అధికారులు ఎన్నికను నిరవధిక వాయిదా వేశారన్నారు. ఉప ఎన్నికలు నిలిచిపోయిన చోట కూడా ఎన్నికల కమిషన్ ప్రజాస్వామ్య యుతంగా ఎలక్షన్లు నిర్వహించాలన్నారు. భవిష్యత్తులో ప్రజలే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ, ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శులు బత్తుల రామారావు, కన్నమాల శామ్యూల్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కీసర లోకేష్, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మెండెం రామారావు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు బోశెట్టి బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులపై వేధింపులు ఆపండి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడలో 40 సంవత్సరాలకు పైబడి తట్టా, బుట్టా, బల్లలపై వ్యాపారాలు చేసు కుంటూ జీవిస్తున్న చిరువ్యాపారులపై అధికార పార్టీ వేధింపులు ఆపాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్‌లో విజయవాడ హాకర్స్, తోపుడు బండ్ల యూనియన్ (సీఐటీయూ) నగర కమిటీ ఆధ్వర్యాన చిరు వ్యాపారులపై వేధింపులు ఆపాలని, వారికి రక్షణ కల్పించాలని కోరుతూ శనివారం ధర్నా చేశారు. చిరు వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికార పార్టీ నేతల తీరుపై నిరసన తెలిపారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబురావు మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలోకి వస్తే చిరువ్యాపారులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత చిరు వ్యాపారులపై దౌర్జన్యాలు, బెదిరింపులు అధికమయ్యాయన్నారు. అధికార టీడీపీ నాయకులు హాకర్ల పొట్టకొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రజలకు అందుబాటు ధరలతో వ్యాపారాలు చేసుకుంటున్న వారిని తొలగించడం సరైంది కాదన్నారు. సీఐటీయూ జిల్లా నాయకుడు.. దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ బీసెంట్ రోడ్డులో 40 ఏళ్ల నుంచి రోడ్డుకు ఇరువైపులా తోపుడుబండ్లు పెట్టుకొని చిరువ్యాపారులు ఉపాధి పొందుతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నేతలు కక్షగట్టి రోడ్డు మధ్యలో దళారులతో తోపుడుబండ్లు పెట్టించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారన్నారు. 2014 స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ కింద చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి రక్షణ కల్పించి మౌలిక సదుపాయాలు కల్పించాలని నిబంధనలు ఉన్నాయన్నారు. 50 డివిజన్ సీపీఎం కార్పొరేటర్ బి.సత్యబాబు, సీఐటీయూ సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె.దుర్గారావు, సెంట్రల్ సిటీ నాయకులు వై.సుబ్బారావు, ఎం.సీతారాములు, ఇ.వి నారాయణ, టి.కృష్ణ, చంద్రశేఖర్, హాకర్స్ యూనియన్ నాయకుడు బి.లక్ష్మణ, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బి.వెంకటేశ్వరావు, సీహెచ్ మురళి, హాకర్స్ నాయకులు బి.శ్రీనివాసరావు, పి.సాంబిరెడ్డి, గోపి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు బాబురావు

## గోడౌన్‌లో దొంగలు పడ్డారు

పెదప్రోలు(మోపిదేవి): పెదప్రోలు గ్రామంలో ధాన్యం, మినుము వ్యాపారి కేతరాజు పాపయ్య గోడౌన్‌లో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు పడి బీరువాలోని సుమారు రూ. 5 లక్షల నగదు దొంగిలించినట్లు బాధితులు తెలిపారు. 216 జాతీయ రహదారికి సమీపంలో గోడౌన్ ఉంది. బీరువాలో భద్రపర్చిన నగదును పట్టుకు పారిపోయినట్లు తెలిపారు. పదునైన ఆయుధంతో తాళం వేసిన తలుపు గడియను పగలగొట్టి లోపలకు ప్రవేశించి బీరువాలోని నగదు తస్కరించినట్లు చెబుతున్నారు. సమాచారం అందుకున్న చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, ఎస్‌ఐ సత్యనారాయణతో కలసి ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించారు. సమీపంలోని సీసీ పుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం అందిన తర్వాత వివరాలు చెబుతామని ఎస్‌ఐ సత్యనారాయణ వివరించారు.



బీరువా పరిశీలిస్తున్న పోలీసులు

# సాక్షి సండే క్లాసిఫైడ్స్

**EDUCATION**

- శ్రీనివాస టుటోరియల్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

**COACHING**

- గత 20 సం.లుగా అనుభవం గల లెక్చరర్స్‌తో పాలిటెక్నిక్, APRJC, IIIT ఎంట్రన్స్ కోచింగ్. క్లాసులు ప్రారంభం: 01-04-2025. IV to X అడ్మిషన్లు జరుగుచున్నవి. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవింద వీధి, విద్యాధరపురం, విజయవాడ-12. ఫోన్: 0866 - 2411914, 94402 80263

**COACHING**

- KR's IIT & Medical Academy : NEET, EAMCET & POLYCET Short Term Coaching by 25 yrs exp. Faculty. Mogalrajpuram, VJA. ✆ 98485 58159

**REAL ESTATE**

- గొల్లపూడి, రాయనపాడు, కంచికచర్ల పరిసర ప్రాంతాలలో వెంచర్లలో గల ప్లాట్స్, కమర్షియల్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మదలచిన వారు సంప్రదించండి ✆ 83096 51864

**FLAT FOR SALE**

- లయోలా కాలేజీ వెనుక, జయప్రకాష్ నగర్, వాల్డాస్ మాన్షన్ నందు 3వ ఫ్లోర్, 2 BHK ఫ్లాట్ తూర్పు ఫేస్, లిఫ్ట్, కారు పార్కింగ్ 1150Sft 56Lకు అమ్మకం. ✆ 97009 27660, 99499 30337
- విజయవాడ ఫ్లాట్ : ప్రసాదంపాడు, బల్లెం వారి స్ట్రీట్ గ్రీన్ ఊక్స్ సెమీ గేటెడ్ అపార్ట్‌మెంట్స్‌లో 1835 Sq. Ft. 3 BHK East Face & West Face 3 వ ఫ్లోర్, 5వ ఫ్లోర్ అమ్మకంనకు కలవు. కార్ పార్కింగ్ & జనరేటర్ వసతి కూడా కలదు.సంప్ర: ✆ 99480 95226
- కొత్తవి 2 BHK-1290 Sft, 3 BHK-1550 S.ft. ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. PVR Meadows (70 Flats) శ్రీ కనకదుర్గా నగర్ కాలనీ, మహానాడు రోడ్డుకి దగ్గర, VJA✆ 97034 19192

**కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం**

**విజయవాడ కరెన్సీనగర్ నందు అద్దెలు వస్తున్న G+2 బిల్డింగు అమ్మకం.**

**సెల్: 9347110914**

- 3 BHK, 2140 Sft Delux Flat కానూరు ఉమాశంకర్ నగర్‌లో & 2 BHK 1270 Sft Flat 100 Ft రోడ్, నియర్ బందర్ రోడ్ Cell : 93904 72429, 92478 76734
- విజయవాడ మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ డోర్ నెం. 40-9/12-3 ఫ్లాట్ నెం. 79, A+ బిస్లెస్ ప్రక్క రోడ్ 1 BHK గ్రౌండ్‌ఫ్లోర్, 560 Sft ఫ్లాట్ అమ్మకానికి కలదు. 38 చ॥గ॥ 32 లక్షలు ✆ 9618150279

**HOUSE FOR SALE**

- మున్నలో SBI బ్యాంక్ సెంటర్‌కి దగ్గరలో న్యూ ఇండివిడ్యువల్ హౌస్ 124 చ॥గ॥లలో 2 BHK, విత్ డైనింగ్ హాల్ అమ్మకానికి కలవు. బ్యాంక్‌లోన్ సౌకర్యంతో ✆ 93474 47565

**PLOT FOR SALE**

- విజయవాడ ఫ్లాట్ : పెదపులిపాక కరకట్ట రోడ్డు ఫేసింగ్‌తో బెంజిసర్కిల్ నుండి 7 KM దూరంలో 150, 183 & 220 చ.గ. ప్లాట్స్ APCRDA & AP RERA అప్రూవల్‌తో అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. కస్టమర్ గృహ నిర్మాణం జరుగుచున్నవి ✆ 99480 95226
- VJA, రామవరప్పాడు, ఇన్నోటెల్-SLV మధ్యలో 80 అ॥రోడ్డును ఆనుకొని 350 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో LP నెంబర్‌తో ఓపెన్ ప్లాట్స్ కొరకు ✆ 99123 93377
- విజయవాడ పాతపాడు శివారు, మంగళాపురం నుండి ఉడా కాలనీకి రోడ్డు, పడమర ఫేస్ చ.గ. 1064లు (67x143) భూమి అమ్మబడును. చ॥గ॥ రేటు 9,500/-, బెజవాడ రాజారావు ✆ 89859 17897, 94402 80263
- విజయవాడ, కంకిపాడు బస్‌స్టాండ్ దగ్గర, లాకుల సెంటర్ దగ్గరలో 10 సెంట్లు స్థలము పడమర ఫేసింగ్‌తో (అందులో ఉన్న 6 పోర్షన్ల ఇళ్ళతో కలిపి) అమ్మకము. ✆ 96198 61798
- బందర్ రోడుకు వాకబుల్ డిస్టెన్స్‌లో తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన CRDA లేఅవుట్ ఉగాది ఆఫర్ గజం కేవలం 10000 మాత్రమే. గోల్డ్ ఆఫర్ కూడా కలదు. ✆ 80746 99233

**CONSTRUCTIONS**

- తక్కువ ఖర్చు, పూర్తి క్వాలిటీతో మీ ఇల్లు మరియు ఇతర ఏ కట్టడాలైన కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టబడును. సంప్ర : PVR Constructions, VJA ✆ 77805 69091

**BUILDING & CONSTRUCTIONS**

- 20 సం॥ల కన్‌స్ట్రక్షన్స్ అనుభవంతో, 100% క్వాలిటీ మెటీరియల్స్‌తో అతి తక్కువ SFT రేటుకు మీ ఆలోచనకు తగ్గట్టుగా కాంట్రాక్ట్ పద్ధతిలో బిల్డింగ్స్ కట్టించి ఇవ్వబడును. KSB Constructions, VJA ✆ 9490184848

**TO-LET**

- విజయవాడ, లబ్బీపేట, గ్రీన్‌ల్యాండ్ ఫంక్షన్ హాల్ ఎదురు, చందన గ్రాండ్ ప్రక్క సందులో వైష్ణవి రెసిడెన్సీలో ఫ్లాట్ నెం. G-1, 3 BHK అద్దెకు ఇవ్వబడును. ✆ 89850 65785

**SERVICES**

**WATER PROOF**

- తులసి వాటర్ ప్రూఫింగ్ : నీరు కారుట, గోడకి చెమ్మ, కరోర్స్ చెమ్మ, వాల్ క్రాక్స్, సెల్లార్, బాత్రూమ్స్ లీకేజీలు 100% నివారణ. కాంట్రాక్ట్, ప్లంబింగ్ వర్క్స్ చేయబడును. ✆ 90597 77882

**AMBULANCE SERVICE**

- 24/7 ఎమర్జెన్సీ అంబులెన్స్ సర్వీస్: A/c, వెంటిలేటర్ & ఫ్రీజర్ బాక్స్ సదుపాయం కలదు. ✆ 939 111 5067, 888 153 8888 ఆల్ ఇండియా అంబులెన్స్ సదుపాయం కలదు.

**OLD AGE HOME**

- మాతృశ్రీ హోమ్‌కేర్ సర్వీస్, మంచంపై ఉన్న వృద్ధులకు, పేషెంట్లకు, బేబీకేర్, ఇంటి/వంట పనిచేయుటకు అనుభవం గల ఆయాలు, అటెండర్స్ వర్కులు 24 గం॥ మీ ఇంటికి పంపగలము. ✆ : 99895 58736, 83176 01335

www.sakshi.com

**WANTED**

- హాస్పిటల్ స్టాఫ్ కావలెను, నివాస వసతి కలదు. బాలాజీ E.N.T. హాస్పిటల్, 29-10-15, నరసింహారావునాయుడు వీధి, సూర్యారావుపేట, VJA-2. ✆ 83318 52719, 98481 61058.
- గన్నవరం దగ్గరలోగల బీబీగూడెం నందు 12 గంటల డ్యూటీ చేయుటకు అనుభవం కలిగిన సెక్యూరిటీ గార్డ్స్ కావాలి వయస్సు 45 సం., టెన్త్ పాస్. ✆ 98667 93288
- ప్రముఖ బ్యాంకింగ్ రికవరీ ఏజెన్సీ విజయవాడ & గుంటూరులో పనిచేయుటకు కావలెను. Field Executives (Sal:15-22K +Incentive), Tele Callers (Sal:10-15K+Incentive) 92484 86177
- వాచ్‌మెన్ కావలెను. విజయవాడ, పటమట, రామలింగేశ్వర నగర్‌లోని పవన్ రివేర అపార్ట్‌మెంట్స్ నందు పనిచేయుటకు, రూమ్ కలదు. ఇన్నీ చేసుకొని వచ్చును. ✆ 97050 90784, 97004 68190
- విజయవాడ, కానూరులో గల విద్యాసంస్థకు వైస్ ప్రిన్సిపాల్స్ -3 (M), (15000). టెలికాలర్స్ -15 (F) (9000 & 15000) కావలెను. హాస్టల్ వసతి + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ✆ 94408 24347
- ప్రముఖ ప్రింటింగ్ కంపెనీలో పనిచేయుటకు Coreldraw & DTP, Photoshop వచ్చిన డిజైనర్స్, Helpers కావలెను. ✆ 99123 41915, 76598 29999
- పోరంకిలోని ప్రముఖ పబ్లికేషన్స్‌కు అనుభవం గల DTP ఆపరేటర్లు, లేడీ అకడమిక్ కో-ఆర్డినేటర్స్, అకౌంటెంట్స్ కావలెను. అర్హత & అనుభవం బట్టి జీతం నిర్ణయించబడును. ✆ 77300 35678.
- ప్రముఖ ఆయుర్వేద షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, హెల్పర్స్ కావలెను. వయస్సు: 22 సం॥లోపు. Qly:10th to డిగ్రీ. ✆ 73866 78714
- డెలివరీ బాయ్స్ అర్జంట్‌గా కావలెను. జీతం: 22,000/-, Oil: 4,000/-, Food Free + Increments. ✆ 9560416824, 8919417824
- న్యూ ఆటోనగర్, తాడిగడప, కానూరు, పోరంకి, నిడమానూరు, సింగ్‌నగర్, గోశాల, గంగూరులలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥. ✆ 96401 41999, 73860 12524, 7794 888 452
- Wanted Technicians ( 10th Or inter ) from VIJAYAWADA for Maruti fire Services send resume 9440477249, 9440451249 marutifireservices@yahoo.co.in
- బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్, PRO's లేడీ రిసెప్షనిస్ట్, ఆఫీస్ బాయ్స్ కావలెను. సంప్ర : సా॥ 5 pm to 9 pm లోపు. సంప్ర : ✆ 93812 58525, విజయవాడ
- ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు వెంచర్‌లో ఫ్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ మరియు లేడీ టెలీకాలర్స్ కావలెను. సంప్ర॥ ✆ 79896 51077.
- ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు AGM - Accounts కావలెను. CA Qualified. Min 3 to 5years Experience. Contact: 91333 99257
- హన్మకొండ: హాస్టల్‌లో వంట చేయుటకు భార్యాభర్తలు ఉన్నవారు కావలెను. ఉచిత వసతి + భోజనం మరియు జీతం ఇవ్వబడును. సంప్ర: 80744 65703, 98490 38142
- హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పనిచేయుటకు నర్సులు, కేర్ టేకర్లు, ఆడ/ మగ/ జంట కావలెను. ఫోన్: 9347556162/ 8309615249
- కష్టమైన్నీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40 వేలు,ఫ్రీరూం+భోజనం,HYD. 9666253675
- సాయిరామ్ హోంకేర్ Hydలో బేబీకేర్, పేషెంట్ కేర్,ముసలివారిని చూసుటకు ఆయాలు/నర్సులు ఇంటి/వంటపనికి మనుషులు (ఆడ/మగ) కావలెను. జీ. 18 వేలు. 9949094607, 9908454607
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18k. ఫోన్: 9640400073, 9160900024

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు

**మంత్రి కొల్లు రవీంద్ర**

చిలకలపూడి(మచిలీపట్నం): రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించిందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం సాయంత్రం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యాన జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర.. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కలెక్టర్ బాలాజీ, ఎంపీ బాలశౌరితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా, డీఆర్వో చంద్రశేఖరరావు, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి రబ్బానీ, పశుసంవర్ధకశాఖాధికారి చిననరసింహులు, జెడ్పీ డెప్యూటీ సీఈవో ఆర్‌సీ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.



ప్రార్థనల్లో మంత్రి రవీంద్ర, కలెక్టర్ బాలాజీ తదితరులు

# గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

ఉంగుటూరు: కర్ణాటకకు గంజాయి తరలిస్తున్న ముగ్గురిని ఆత్కూరు పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఆత్కూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఆర్.గంగాధర్ వివరాలను వెల్లడించారు. కొందరు వ్యక్తులు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో ఎస్పీ, డీఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాలమేరకు ఆత్కూరు ఎస్‌ఐ చావా సురేష్ తన సిబ్బందితో శుక్రవారం సాయంత్రం పొట్టిపాడు టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా వచ్చిన కారును తనిఖీ చేయగా అందులో గంజాయిని గుర్తించారు. సమాచారాన్ని ఉంగుటూరు తహసీల్దార్ జె.విమలకుమారికి తెలియజేసి ఆమె సమక్షంలో తనిఖీలు నిర్వహించారు. కారులో మూడు బస్తాల్లో ప్యాకింగ్ చేసిన 60కేజీల గంజాయిని, అందులో ప్రయాణిస్తున్న చంటిబాబు, సంతోష్, భాస్కర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శివారు శివమామిడికి చెందిన దలాయి చంటిబాబు గంజాయి సేకరించి అమ్ముతుంటాడని తెలుసుకున్నారు. అతని వద్ద గంజాయి కొనుక్కొక్కొని గతంలో కొంతమంది.. పోలీసులకు పట్టుబడ్డారు. అప్పట్లో వారితో పాటు చంటిబాబుపై పాడేరులో రెండు కేసులు, అనకాపల్లి రూరల్, సుళ్లూరు పీఎస్‌లో కేసులు ఉన్నాయి.

**తీరు మారలేదు**

అనేకసార్లు జైలుకు వెళ్లి వచ్చినా చంటిబాబు తీరు మారలేదు. దీంతోఅతను మళ్లీ కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని జంగి గ్రామానికి చెందిన సంతోష్‌తో 60 కేజీల గంజాయిని రూ.64 వేలుకు డెలివరీ చేస్తానని ఒప్పందం చేసుకున్నాడు. హైదరాబాద్‌కు చెందిన మూడావత్ భాస్కర్ కారులో గంజాయిని తరలించేందుకు అంగీకరించారు. పాడేరులోని చంటిబాబు ఇంటివద్ద కారులో గంజాయి లోడ్ చేసి తిరుగు ప్రయాణమయ్యారు. భాస్కర్ తండ్రి హైదరాబాద్‌లో హోంగార్డు కుమారుడైనా ఈజీమనీకి అలవాటుపడి గంజాయి రవాణా చేస్తున్నాడు. దశరథ్, సుధాకర్ సహకారంతో రవాణా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తెలిసింది. గంజాయి రవాణాకు పాల్పడిన మిగతా వారిని కూడా అదుపులోకి తీసుకోవాల్సి ఉందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో జంక్షన్ సీఐ సత్యనారాయణ, ఎస్‌ఐ సురేష్ పాల్గొన్నారు. నిందితులను అదుపులోకి తీసుకోవడంలో ప్రతిభ చూపిన ఆత్కూరు పోలీసులను ఎస్పీ గంగాధర్‌రావు అభినందించారు.



ఆత్కూరు పీఎస్‌లో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ గంగాధరరావు, డీఎస్పీ శ్రీనివాసరావు

## చెరువులోపడి మృతి చెందిన మహిళ వివరాలు లభ్యం

పెదకళ్లేపల్లి(మోపిదేవి): పెదకళ్లేపల్లి చెరువులో పడి మృతి చెందిన మహిళ వివరాలు లభ్యమయ్యాయి. ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు కూచిపూడి అగ్రహారానికి చెందిన పసుపర్తి వెంకటకృష్ణ భార్య కామేశ్వరి (51)గా గుర్తించినట్లు తెలిపారు. ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఐదేళ్లుగా మానసిక వ్యాధితో వైద్యం పొందుతున్నట్లు చెప్పారు. ఇటీవల మహాశివరాత్రికి పెదకళ్లేపల్లికి కుటుంబ సమేతంగా వచ్చారని, శుక్రవారం కూచిపూడిలో బస్సు ఎక్కి పెదకళ్లేపల్లిలో దిగినట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో చెరువులోకి దిగి మృత్యువాత పడినట్లు వివరించారు. సమాచారం తెలుసుకున్న ఆమె కుటుంబ సభ్యులు రావడంతో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.